డిసెంబర్ 24, 2002

ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.60 (డిసెంబర్ 24, 2002)

భారతీయ రిజర్వు బ్యాంకు

విదేశీ మారకం నియంత్రణ శాఖ

కేంద్ర కార్యాలయం

ముంబాయి 400 001

ఎపి (డిఐఆర్ సిరిస్) సర్క్యులర్‌నం.64

విదేశీ మారకంలో అధికృత డీలర్‌లందరికీ

మహాశయా,

నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతా - నివాసిత వ్యక్తులకు సదుపాయం

అధికృత డీలర్‌లు, ఎపి (డిఐఆర్‌సిరిస్) సర్క్యులర్ నం.53, తేది: నవంబర్ 23, 2002 నూ ప్రకటన సం. ఫెమ 74/2002 - ఆర్‌బి. తేది: నవంబర్ 1, 2002 ను గమనించమని కోరడమైంది. వీటి ప్రకారం కొన్ని నిర్ణీత ప్రయోజనాల నిమిత్తం కరెన్సీ నోట్లు, బ్యాంకు నోట్లు, ట్రావెలర్ చెక్కుల రూపంలో ఆర్జించిన విదేశీ మారకం నుంచి భారతదేశంలోని అధికృత డీలర్ దగ్గర నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతాను తెరవడానికి ఉంచుకోవడానికీ, నిర్వహించడానికీ నివాసితులను అనుమతించడం జరిగింది.

2. పై ప్రకటనలో సూచించిన ప్రయోజనాలకూ విధానానికీ తోడు నివాసి విదేశీ కరెన్సీ (దేశీయ) ఖాతాను ఆర్జించిన విదేశీ మారకంలోనూ లేదా (కంపెనీల చట్టంలో నిర్వచించినట్లుగా) సన్నిహిత బంధువుల నుంచి స్వీకరించిన బహుమతులతోనూ తెరవవచ్చు/క్రెడిట్ చేయవచ్చుననీ నివాసిత వ్యక్తుల సాధారణ బ్యాంకింగ్ ఛానెళ్ల ద్వారా భారతదేశానికి తిప్పి పంపాలని ఇప్పుడు నిర్ణయించడమైంది. విదేశీ మారకం ఆర్జనలు, వస్తువులను/లేదా సేవలను ఎగుమతి చేయడం ద్వారా, రాయల్టీ, గౌరవ పారితోషికం మొదలైన వాటి ద్వారా ఆర్జించినవై

ఉండాలి.

3. ప్రకటన సం. ఫెమ 74/2002 ఆర్‌బి. తేది: నవంబర్ 1, 2002 కు అవసరమైన సవరణలు, విడిగా జారీ చేయడం జరుగుతుంది.

4. అధికృత డీలర్లు, సర్క్యులర్‌లోని అంశాలను తమ సంబంధిత విభాగాల దృష్టికి తీసుకుపోవలసి ఉంటుంది.

5. ఈ సర్క్యులర్ లోని ఆదేశాలను, విదేశీ మారకం నిర్వహణ చట్టం 1999 (42 ఆఫ్ 1999) లోని సెక్షన్ 10 (4), సెక్షన్ 11(1) జారీ చేయడం జరిగింది.

మీ విధేయుడు

(జి. పద్మనాభన్)

ఆఫీసర్ ఇన్‌ఛార్జి